


వైఎస్సార్‌సీపీ యువ నేత అరెస్ట్

వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు ఈశ్వరరావును పోలీసులు కారణం చెప్పకుండా అరెస్ట్ చేశారు. ఇది అన్యాయమని మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 8లో



ఆసక్తిగా పోలీస్ ఓపెన్ హౌస్

నర్సీపట్నం టౌన్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఓపెన్ హౌస్‌లో విద్యార్థినులకు పోలీసు ఆయుధాల గురించి వివరించారు. 8లో



న్యూస్‌రీల్

లైన్ ఇన్‌స్పెక్టర్ మాణిక్యాలరావుకు జాతీయ అవార్డు



మాకవరపాలెం: విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బొంతు మాణిక్యాలరావు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన గత రెండున్నరేళ్లుగా మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా ఆయన ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారని ఏఈ బాల కృష్ణ శనివారం తెలిపారు. కింది సిబ్బందిని సమన్వయం చేస్తూ లైన్ ఇన్‌స్పెక్టర్ మాణిక్యాలరావు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రశంసలు పొందారని, ఆయన సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారని ఏఈ తెలిపారు. ఈనెల 4న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి చేతుల మీదుగా మాణిక్యాలరావు అవార్డు అందుకోనున్నట్టు పేర్కొన్నారు. ఆయనకు ఏఈతోపాటు ఇతర ఆపరేషన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పింఛన్ల పంపిణీ ప్రారంభం



మునగపాకలో దివ్యాంగురాలు పల్లవికి పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

మునగపాక: కలెక్టర్ విజయ కృష్ణన్ శనివారం మునగపాకలో నలుగురు లబ్ధిదారులకు పింఛన్ అందజేసి, కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ప్రతి నెలా సకాలంలో పింఛన్ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా మునగపాకలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి స్థానిక రైతు ఈ సందర్భంగా తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆమె సంబంధిత వీఏఏ సింధూజను పిలిపించి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. లక్ష్యం మేర ధాన్యం సేకరించామని, త్వరలో ధాన్యం కొనుగోలు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పూడిమడక రోడ్డులో అధికలోడుతో భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎంపీటీసీ బోడకుర్తి గణేష్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రహదారి విస్తరణ ద్వారా సమస్యకు చెక్ పెట్టవచ్చని, బాధితులంతా రహదారి విస్తరణకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఎంపీడీవో ఎం.ఉషారాణి, తహసీల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు, ఈవోఆర్డీ ఎం.సోమరాజు, వెలుగు ఏపీఎం బాలరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

14న అప్పన్న డోలోత్సవం

సింహాచలం: ఫాల్గుణ పౌర్ణమి పురస్కరించుకుని ఈ నెల 14న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి డోలోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన ఈవో కె.సుబ్బారావు శనివారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు కొండ దిగువ పుష్కరిణి సత్రం వద్ద ఉన్న మండపంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 6.30 గంటలకు కొండదిగువ పుష్కరిణి సత్రం ప్రాంగణంలో ఉన్న మండపంలో వేంజేపచేసి డోలోత్సవం, వసంతోత్సవం, చూర్ణోత్సవం జరుగుతుందన్నారు. ఆరోజు ఉదయం నిత్యకల్యాణం రద్దు చేస్తున్నామన్నారు.



కొక్కిరాపల్లి అంబేడ్కర్ గురుకుల కళాశాల పరీక్ష కేంద్రం వద్ద కోలాహలం



అచ్యుతాపురం ప్రశాంతి కళాశాల కేంద్రంలో పరీక్ష నిర్వహణ తీరు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 510 మంది గైర్హాజరు

యలమంచిలి రూరల్:

జిల్లాలో ఇంటర్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం, ఉర్దూ లాంగ్వేజ్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 510 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 11,132 మందికి గాను 10,832 మంది హాజరయ్యారు. 300 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 2523 మందికి గాను 2313 మంది హాజరు కాగా 210 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 13655 మంది విద్యార్థులకు 13145 మంది పరీక్షలకు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బి సుజాత తెలిపారు. అచ్యుతాపురంలోని ప్రశాంతి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ విజయ కృష్ణన్ పరిశీలించారు. ఉదయం తొమ్మిది గంటలకు పరీక్ష ప్రారంభం కావడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను 8.30 గంటల నుంచి పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. మొదటిరోజు పరీక్ష కావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు వారి వెంట వచ్చారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అనేక చర్యలు తీసుకున్నట్టు డీఐఈవో సుజాత తెలిపారు.



నోటీసు బోర్డులో రూమ్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థినులు



నర్సీపట్నంలో చెక్ చేసి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తున్న కానిస్టేబుల్

కూటమి నేతల వాచాలత్వంపై

చర్యలెప్పుడు?

- బోసాని అరెస్ట్‌తో కొత్త సంస్కృతికి తెరతీశారు
- ఎల్లో మీడియాలో రాతలకే రాష్ట్ర బడ్జెట్ పరిమితం
- చంద్రబాబు రూ.1.20 లక్షల కోట్లు అప్పు చేస్తే గొప్పగా రాతలా?
- వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ కన్నబాబు ఫైర్



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ కన్నబాబు

సాక్షి, విశాఖపట్నం: అసెంబ్లీ సాక్షిగా తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, తమ పార్టీ నేతలపై అత్యంత హీనంగా బండ బూతులు మాట్లాడిన కూటమి పార్టీల నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. సినీనటుడు పోసాని కృష్ణమురళికి ఆరోగ్యం బాలేకపోయినా జైలులో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. లాసన్స్‌బేకాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు పోసాని అరెస్టు ద్వారా కూటమి ప్రభుత్వం కొత్త సంస్కృతికి తెర తీసిందని, తర్వాత వచ్చే ప్రభుత్వాలు కూడా ఇదే ఆనవాయితీని అనుసరిస్తారనే విషయం మరిచిపోవద్దని హెచ్చరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగమంతా చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌ను పొగడానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. 'వాస్తవ రూపంలోకి ఈ బడ్జెట్ అమలు కాదు.. ఇదంతా అంకెల గారడీ బడ్జెట్ మాత్రమే.. సంపద సృష్టి లేదు. రూ.80 వేల కోట్లను ఎలా పూడ్చుతారు.. అంటే జనం మీద బాదేస్తారా..? ఈ బడ్జెట్ కేవలం ఎల్లో మీడియాలో రాసుకోవడానికే పరిమితం' అని కన్నబాబు అన్నారు. ఒకరేమో బాహుబలి బడ్జెట్ అని, మరొకరు పేదల బడ్జెట్ అని డబ్బా కొట్టడానికే సరిపోయిందన్నారు. తమ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పు చేసి కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల కోసం అప్పు చేస్తే రాష్ట్రాన్ని శ్రీలంకలా చేస్తున్నారని, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రచారం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కాలంలో రూ.1.20 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారంటే.. పాత బకాయిలు చెల్లించామని చెబుతున్నారు. మరి 2014–19లో చేసిన బకాయిలను తమ ప్రభుత్వంలో చెల్లించలేదా..? అని ప్రశ్నించారు. పేదలకు వైద్యం అందించే ఆరోగ్యశ్రీ ఎత్తేస్తున్నారని ఈ బడ్జెట్‌ను చూస్తే స్పష్టంగా కనిపిస్తోందని కన్నబాబు అన్నారు. పార్టీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొన్నారు.



ఆభరణాలు, పూలతో గౌరీదేవి

ఆది దంపతులకు పుష్పాంజలి

చోడవరం: శ్రీస్వయంభూ గౌరీశ్వరస్వామి కల్యాణ శివరాత్రి మహోత్సవాలు పూలంగి సేవతో శనివారం ఘనంగా ముగిశాయి. గత నెల 24న ప్రారంభమైన ఉత్సవాలు ఆరు రోజులపాటు కోలాహలంగా జరిగాయి. శనివారం రాత్రి స్వామివారికి పూలంగి సేవను కనువిందుగా జరిపారు. శ్రీగౌరీశ్వరస్వామివారిని, పార్వతీదేవిని వివిధ వర్ణాలు, రంగురంగుల పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. స్వామివారి శివలింగానికి వెండి నాగాభరణం ధరించి అలంకరించారు. మహాలింగంతోపాటు పక్కనే కొలువుదీరిన పార్వతీదేవి విగ్రహానికి వెండి, బంగారు ఆభరణాలు, పూలతో అలంకరించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతి, వేదపండితులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పూలంగి సేవ నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఊయలలో శ్రీ గౌరీ, పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ఉంచి రకరకాల పండ్లు, పూలు, స్వీట్లు పెట్టి స్వామివారికి ఊంజల్ సేవ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ పుష్పాంజలి సేవను కనులారా వీక్షించి తరించారు.



రంగురంగుల పూలతో గౌరీశ్వరస్వామికి అలంకరణ

'ఎవరెక్స్' క్షతగాత్రులకు న్యాయం చేయాలి



అచ్యుతాపురం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగులు

రాంబిల్లి (యలమంచిలి): లాలంకోడూరు గ్రామ సమీపంలో ఉన్న ఎవరెక్స్ డ్రగ్స్ పరిశ్రమలో శనివారం బాయిలర్ పేలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఉద్యోగులు రాజేశ్వరరావు, పెంటయ్యనాయుడులకు పరిశ్రమ యాజమాన్యం మెరుగైన చికిత్స అందించి నష్టపరిహారం అందించాలని సిటు జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు ఆగడం లేదని, దుర్ఘటన జరిగినప్పుడు హడావుడి తప్ప ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించడంలో తీవ్రంగా విఫలమవుతున్నారని విమర్శించారు. భద్రత ఆడిట్లు సక్రమంగా జరగడం లేదని, అందువల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

టీడీపీ, జనసేన కార్యకర్తల వివాదం

- పాఠశాల ఫేర్‌వెల్‌కు సొమ్ము వసూళ్లపై రగడ
- కత్తితో దాడి చేయడంతో టీడీపీ కార్యకర్తకు గాయాలు



గాయపడ్డ టీడీపీ కార్యకర్త అల్లం వెంకునాయుడు

దేవరాపల్లి: తెనుగుపూడి గ్రామంలో టీడీపీ కార్యకర్తపై అదే గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త దాడి చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ దాడిలో టీడీపీ కార్యకర్త వెంకునాయుడు తలపై పెద్ద గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన వెంకునాయుడును దేవరాపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కె.కోటపాడు కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. వెంకునాయుడు భార్య కాసులమ్మ తెనుగుపూడి హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్‌గా పనిచేస్తున్నారు. బాధితుడు వెంకునాయుడు విలేకర్లకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తెనుగుపూడి హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన ఫేర్‌వెల్ వేడుకలకు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ మండల విద్యాశాఖ అధికారికి జనసేన కార్యకర్త ఆనంద్ ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై ఆనంద్‌ను అడిగేందుకు వెళ్లిన తనను అతని తండ్రి పట్టుకోగా ఆనంద్ కత్తితో దాడి చేశాడని వెంకునాయుడు తెలిపారు. ఈ విషయాన్ని ఆనంద్ వద్ద ప్రస్తావించగా ఫేర్‌వెల్ వేడుకల నిమిత్తం విద్యార్థుల నుంచి ఉపాధ్యాయులు భారీగా డబ్బులు వసూలు చేశారని ఎంఈవోకు ఫిర్యాదు చేశానన్న అక్కసుతో వెంకునాయుడు తనపై రెండు సార్లు దాడి చేశాడన్నారు. కత్తి పట్టుకొని జీడితోటలో పనికి వెళ్తున్న సమయంలో తనపై దాడి చేసిన సందర్భంలో కత్తి పిడి తగిలి ఉంటుంది తప్ప అతడిపై కత్తితో దాడి చేయలేదని ఆనంద్ చెప్పాడు. అయితే తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని స్థానిక ఎస్ఐ మల్లేశ్వరరావు చెప్పారు. గాయపడ్డ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి, కె.కోటపాడులో ఇరు వర్గాల మధ్య రాజీ కుదుర్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

తెనుగుపూడిలో టీడీపీ వర్సెస్ జనసేన

వీరిద్దరి మధ్య తగాదా కాస్తా తెనుగుపూడిలో టీడీపీ వర్సెస్ జనసేనగా మారింది. దీంతో రెండు పార్టీల నాయకులు విడిపోయి ఆయా పార్టీల కార్యకర్తలకు మద్దతుగా నిలవడంతో వివాదం మరింత ముదిరింది. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ, జనసేన నాయకులు వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తున్నా గాయపడ్డ వెంకునాయుడు మాత్రం ససేమిరా అంటున్నట్లు తెలిసింది.

అభివృద్ధి చూపలేక విధ్వంసకాండ

- గత ప్రభుత్వ శిలాఫలకాల ధ్వంసం
- కూటమి ప్రభుత్వం విష సంస్కృతిని ఈసడించుకుంటున్న ప్రజలు



దుండగులు ధ్వంసం చేయడంతో శిథిలమైన శిలాఫలకం

దేవరాపల్లి: సంపద సృష్టిస్తామని, అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రగతి చూపలేక చతికిలపడింది. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. దేవరాపల్లి సంతతోట వద్ద దేవరాపల్లి–చిననందిపల్లి తారు రోడ్డు నుంచి చేనులపాలేనికి రూ.1.21 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును గత ఏడాది జనవరి 13న అప్పటి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఎవరికీ ఆటంకం లేకుండా ఓ మూలన ఏర్పాటు చేసినప్పటికీ అసూయతో ఉద్దేశపూర్వకంగా రెండు రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేశారు. ఇటీవల పెదనందిపల్లి కాలనీలో సైతం శిలాఫలకాన్ని ఇదే మాదిరిగా ధ్వంసం చేశారు. మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా శిలా ఫలకాల ధ్వంసం చేసే విష సంస్కృతిని తీసుకురావడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చేతనైతే అభివృద్ధి చేసి తమ పేర్లతో శిలాఫలకాలు ఆవిష్కరించుకోవాలి తప్ప గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం నీతిమాలిన చర్య అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, సంబంధిత అధికారులు స్పందించి శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎస్ఐ టి.మల్లేశ్వరరావు వద్ద ఈ విషయం ప్రస్తావించగా సంతతోట వద్ద శిలాఫలకం ధ్వంసం చేసిన ఘటన తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమన్నారు.

ఏయూపై చిన్నచూపు..!

- బడ్జెట్ కేటాయింపుల్లో అంకెల గారడీ
- వందేళ్ల ఉత్సవాలకు నిధులు ఊసేలేదు
- భారంగా మారనున్న వేతనాల చెల్లింపులు
- గత బకాయిలపై స్పష్టత కరువు



విశాఖ విద్య : ఆంధ్ర యూనివర్సిటీకి బడ్జెట్ కేటాయింపులు అంతా అంకెల గారడీలా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఏడాది లెక్కను ప్రాతిపదికగా.. 2025–26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.389.34 కోట్లు నిధులు కేటాయించారు. అయితే ఏప్రిల్‌లో ఆంధ్ర యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. చారిత్రాత్మకమైన వందేళ్ల పండగను ఏడాదంతా జరుపుకునేలా వర్సిటీ అధికారులు సమాయత్తమవుతున్నారు. ఇలాంటి తరుణంలో తాజాగా బడ్జెట్ కేటాయింపులు ఏ మూలకు సరిపోతాయని ఇక్కడి ఆచార్యులు ప్రశ్నిస్తున్నారు. ఏయూ విషయంలో కూటమి ప్రభుత్వం పైకి చెప్పేది ఒకటైతే, ఆచరణలో మరోలా ఉందని విద్యావేత్తలు బాహాటంగానే అంటున్నారు.

నాన్ టీచింగ్‌కు టైం స్కేల్ ఇంకెప్పుడో..

వర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తామని కూటమి నేతలు అధికారంలోకి రాక ముందు హామీ ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపులు ఇందుకు అనుగుణంగా లేకపోవడంతో.. ఇప్పట్లో ఆ హామీ అమలయ్యే పరిస్థితి కనిపించటం లేదు. ఏయూలో 1000 మంది వరకు నాన్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. వీరంతా తమకు టైం స్కేల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూడకతప్పని పరిస్థితి.

వేతనాలకు తప్పని ఎదురుచూపులు

వర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కలిపి 2,010 మంది వరకు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.16 కోట్లు జీతాల రూపేణా చెల్లిస్తున్నారు. పెన్షనర్స్ 3,500 మంది వరకు ఉన్నారు. వీరికి నెలకు రూ.17.5 కోట్లు అవసరం ఉంటుంది. యూనివర్సిటీలో ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.43 కోట్లు వరకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం సవ్యంగా నిధులు మంజూరు చేయకపోవడంతో.. వర్సిటీ సొంత నిధులతో వీరందరికీ అడ్వాన్స్‌లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై వర్సిటీ ఆచార్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే సామాజిక మాధ్యమాల వేదికగా వర్సిటీ పాలనాధికారులపై బాణాలు రువ్వుతున్నారు.

బకాయిల ఊసేది

ఆచార్యులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, పెన్షనర్స్‌కు అడ్వాన్స్‌ల రూపేణా చెల్లించిన రూ.68 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. దీనిని బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జనవరి నెల వేతనాలు నేటికీ అందకపోగా, ఫిబ్రవరి వేతనాలు ఇంకెప్పుడు ఇస్తారో అని వర్సిటీ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. రూ.68 కోట్లు వస్తే గానీ వేతనాలు చెల్లించలేమని వర్సిటీ అధికారులు చెబుతుండడంపై ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

గత మూడేళ్లలో కేటాయింపులు

సంవత్సరం	రూ. కోట్లలో
2022-23	424.29
2023-24	402.40
2024-25	389.34
2025 - 26	389.34

(ఏడాది పొడవునా వందేళ్ల ఉత్సవాలకు నిధులు లేవు. ప్రభుత్వం నుంచి రూ.68 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది)

'ఎయిడెడ్' భారం ఏయూదే..?

ఆంధ్ర యూనివర్సిటీలో 60 మంది వరకు ఎయిడెడ్ కాలేజీల నుంచి వచ్చిన వారు పనిచేస్తున్నారు. వీరికి నెలకు సుమారుగా రూ.1.2 కోట్లు వేతనాల రూపేణా ఏయూ చెల్లిస్తోంది. వీరందరికీ ప్రమోషన్లకు సంబంధించిన ప్రోత్సాహకాలను యూనివర్సిటీనే చెల్లించాలని తాజాగా ఉన్నత విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇది వర్సిటీకి మరింత భారం కానుంది.

వందేళ్ల ఉత్సవాలు ఎలా..?

వర్సిటీ వందేళ్ల ఉత్సవాలకు బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు ఉంటాయని అంతా భావించారు. కానీ కూటమి ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయకపోవడంతో వందేళ్ల ఉత్సవాలకు నిధులు ఎలా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

విద్యకే తొలి ప్రాధాన్యం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య చేరువ కావాలి
- సమన్వయంతో యూనివర్సిటీ ఖ్యాతి ఇనుమడింపజేస్తా..
- వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రాజశేఖర్



ఆచార్య రాజశేఖర్‌ను పూలమొక్క ఇచ్చి అభినందిస్తున్న రిజిస్ట్రార్

విశాఖ విద్య: ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య జి.పి.రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వర్సిటీ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, వర్సిటీ వ్యవస్థాపక ఉప కులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వైస్ చాన్సలర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆచార్య రాజశేఖర్ ఏయూలో అవినీతికి స్థానం లేదని ఇతర ఆచార్యుల సమక్షంలో విజిలెన్స్ ప్రతిజ్ఞ చేశారు.

పరిశోధకులకు సంబంధించిన పలు దస్త్రాలపై ఆయన తొలి సంతకాలు చేశారు. అనంతరం ఏయూ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో సమావేశమయ్యారు. వీసీగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య రాజశేఖర్‌ను రిజిస్ట్రార్ ధనుంజయరావు పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వర్సిటీ విభాగాధిపతులు, కాలేజీల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఫ్రెండ్లీ వైస్ చాన్సలర్‌గా ఉంటా..

ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ విలేకరులతో మాట్లాడారు. పారదర్శకంగా, అవినీతి రహితంగా పనిచేస్తామన్నారు. విద్యా కార్యక్రమాలకే తాను తొలి ప్రాధాన్యం ఇస్తానన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా ముందుకెళ్తామన్నారు. విద్యార్థులతో ఫ్రెండ్లీ వైస్ చాన్సలర్‌గానే ఉంటానని, వారు ఎప్పుడైనా తనను కలవవచ్చన్నారు.

వందేళ్ల ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకం

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది సంవత్సరంలోకి వెళుతోందని, ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైనదన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. వందేళ్ల ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. వర్సిటీలో ఆచార్యుల కొరత ఉందని, అదే విధంగా నిధుల లేమి కూడా ఉందన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాత ఈ సమస్యను అధిగమించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

గ్రామీణ విద్యార్థులకు పెద్ద పీట

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తామని నూతన వీసీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉన్నత విద్య దిశగా నడిపించడానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు బృహత్తరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు. ఏయూ ఉపకులపతి.. పదవిగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకుంటానన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఏయూ జాతీయస్థాయిలో అభివృద్ధి సాధించడం, పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో లీడర్‌షిప్ అకాడమీ ఏర్పాటు దిశగా పని చేస్తామన్నారు. విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేయడం, ఇండస్ట్రియల్ కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని వివరించారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు అరెస్ట్

స్పీకర్ కక్షసాధింపు చర్యలు ఎన్నాళ్లో సాగవని మాజీ ఎమ్మెల్యే గణేష్ హెచ్చరిక



సీఐ గోవిందరావుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు అల్లంపల్లి ఈశ్వరరావు అరెస్ట్ అన్యాయమని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బలిఘట్టం గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పార్టీ యూత్ నాయకుడు ఈశ్వరరావును టౌన్ పోలీసులు శనివారం ఉదయం స్టేషన్‌కు రప్పించి రాత్రి వరకు అక్కడే ఉంచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ పార్టీ నాయకులతో కలిసి రాత్రి స్టేషన్‌కు వచ్చారు. సీఐ గోవిందరావును కలిసి ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేశామని సీఐ బదులిచ్చారు. స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు చెప్పారని ఎంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెడతారని గణేష్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ఎవరినీ ఇబ్బంది పెట్టమని పోలీసులను ఒత్తిడి చేయలేదన్నారు. ఉద్యోగం పేరుతో డబ్బులు కాజేశాడని టీడీపీ సానుభూతిపరుడైన అశోక్‌కుమార్‌తో తప్పుడు ఫిర్యాదు చేయించి, ఈశ్వరరావును అరెస్ట్ చేయటం దారుణమన్నారు. స్పీకర్ కక్షసాధింపు చర్యలు ఎన్నాళ్లో సాగవని మాజీ ఎమ్మెల్యే గణేష్ హెచ్చరించారు. అనంతరం ఈశ్వరరావును స్టేషన్‌లో కలిశారు. ఈశ్వరరావు, తల్లి, భార్యతో మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్ సిరసపల్లి నాని, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆసక్తిగా పోలీస్ ఓపెన్ హౌస్

- విద్యార్థినులకు పోలీసుల అవగాహన
- ఆయుధాలను ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు
- వారం రోజుల పాటు మహిళా వేడుకలు
- డీఎస్పీ శ్రీనివాసరావు



రైఫిల్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థిని



వందనం చేస్తున్న పోలీసు జాగిలాలు

నర్సీపట్నం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో శనివారం ఓపెన్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు..వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తూ విద్యార్థినుల సందేహాల్ని పోలీసు అధికారులు నివృత్తి చేశారు. ఓపెన్ హౌస్ ప్రదర్శనను డీఎస్పీ పి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వేడుకలను ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. రోజుకో కార్యక్రమం ద్వారా మహిళా భద్రతకు పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. దీనిలో భాగంగానే ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశామన్నారు. మహిళా భద్రతకు తీసుకునే చర్యలను విద్యార్థినులకు వివరించామన్నారు. మహిళా రక్షణకు వినియోగించే 112 వెహికల్స్, డయల్ 100 అవశ్యకతను తెలియజేయడమే ఓపెన్ హౌస్ ముఖ్య ఉద్దేశమన్నారు. వారం రోజుల పాటు కార్యక్రమల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తామన్నారు. అనంతరం పోలీసుశాఖలో వివిధ సందర్భాల్లో ఉపయోగించే తుపాకులు, ఆయుధాలు, సాంకేతిక తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నేరస్తులను పట్టుకోవడం, మందుపాతరలను గుర్తించడంలో పోలీసు జాగిలాలు ఎలాంటి పాత్ర పోషిస్తాయో విద్యార్థులకు వివరించారు. పోలీసు శాఖ విధులు, సమాజ రక్షణలో పోలీసు పాత్రపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్యేక వైద్య శిబిరంలో పోలీసు మహిళా సిబ్బందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఓపెన్ హౌస్‌ను తిలకించేందుకు వివిధ కాలేజీల నుంచి విద్యార్థినులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, సీఐలు జి.గోవిందరావు, ఎల్.రేవతమ్మ, ఎస్ఐలు రమేష్, రాజారావు, పోలీసు సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు హాజరయ్యారు.



ఓపెన్ హౌస్ ప్రదర్శనను ఉద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

కల్యాణోత్సవాల్లో టీవీ నటుల సందడి

చోడవరం: శ్రీ స్వయంభూ గౌరీశ్వరస్వామివారి కల్యాణ, శివరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకల్లో ప్రముఖ నటులు శనివారం రాత్రి సందడి చేశారు. సినీ హీరోయిన్ అంజలి, డైరెక్టర్ వశిష్ఠ, జబర్దస్త్ హాస్యనటులు శాంతికుమార్, టీవీ సీరియల్ నటి గీత ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొన్న వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అభిమానుల మధ్య సందడి చేశారు. సినీ హీరోయిన్ అంజలిని, మిగతా నటులను చూసేందుకు పెద్దసంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కొన్ని సినీ డైలాగ్స్‌తో వారు అందర్నీ అలరించారు. కోలాటం బృందాల ప్రదర్శన నిర్వహించారు. దేవదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం టీవీ, సినీ కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించారు.



చోడవరంలో గౌరీశ్వరస్వామి సన్నిధిలో టీవీ నటులు

మోదమాంబ సన్నిధిలో...

మాడుగుల: స్థానిక మోదమాంబను శనివారం ఉదయం టీవీ, సినిమా నటి రిజ్వాన, జబర్దస్ కామెడీ యాక్టర్ శాంతికుమార్, అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరి వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనాధు మధు, ఉపాధ్యక్షుడు శ్రీనాధు శ్రీనివాసరావు, అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ప్రెసిడెంట్ బీనా పాల్గొన్నారు.

సింహాచలం ఇన్‌చార్జి ఈవో బాధ్యతల స్వీకరణ



బాధ్యతల స్వీకరణ పత్రాలపై సంతకం చేస్తున్న ఈవో సుబ్బారావు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థాం ఇన్‌చార్జి ఈవోగా దేవదాయశాఖ రాజమహేంద్రవరం మల్టీజోన్–1 రీజినల్ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. తొలుత స్వామివారిని దర్శించుకున్నారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భూసేకరణలో గోప్యత ఎందుకు?

- ఏపీఐఐసీ అధికారులను నిలదీసిన రైతులు
- 2013 భూసేకరణ చట్టప్రకారం పరిహారం ఇవ్వాలి
- పెదతీనార్లలో 500 ఎకరాలు సేకరించేందుకు రైతులతో ఏపీఐఐసీ అధికారుల సమావేశం



పెదతీనార్లలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌డీసీ అనిత

నక్కపల్లి: పెదతీనార్ల రెవెన్యూ పరిధిలో 515 ఎకరాల భూములు సేకరించేందుకు శనివారం గ్రామంలో ఏపీఐఐసీ అధికారులు నిర్వహించిన సమావేశానికి రైతుల నుంచి నిరసన సెగ తగిలింది. ఏ అవసరాల కోసం వందల ఎకరాలు భూములు సేకరిస్తున్నారో.. పరిహారం, ప్యాకేజీ ఎంతిస్తారో చెప్పకుండా అభ్యంతరాలుంటే తెలియజేయాలంటూ అధికారులు అడగడం పట్ల గ్రామ సర్పంచ్ మైలపల్లి శ్రీనివాస్‌తోపాటు పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ వారు నక్కపల్లి మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 4500 ఎకరాలు సేకరించి, ఈ భూముల్లో 2,600 ఎకరాలు ఆర్సిలర్ మిట్టల్ నిప్పన్ ఇండియా స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. రెండువేల ఎకరాలు బల్క్ డ్రగ్‌పార్క్ కోసం కేటాయించారు. అయితే బల్క్ డ్రగ్ పార్క్‌కు అదనంగా మరో వెయ్యి ఎకరాలు కావాల్సి ఉంది. పెదతీనార్ల, దొండవాక గ్రామాల పరిధిలో ప్రభుత్వం గోప్యంగా సర్వే నిర్వహించి 515 ఎకరాలను గుర్తించింది. ఇందులో సుమారు 455 ఎకరాలు జిరాయితీ భూమి. దీనికి సంబంధించిన సర్వే కూడా పూర్తయింది. అయితే శనివారం ఏపీఐఐసీ అధికారులు నిర్వహించిన సమావేశంలో.. గుర్తించిన భూమి దేనికోసం సేకరిస్తున్నారు, ధర ఎంత నిర్ణయించారు, నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తారు, ప్యాకేజీ ఏమిస్తారో చెప్పకుండా అభ్యంతరాలుంటే తెలియజేయాలని కోరడం పట్ల రైతుల్లో అసంతృప్తి వ్యక్తమయింది.

ప్రభుత్వ అవసరాల కోసమే..

సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీఐఐసీ ఎస్‌డీసీ అనిత మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాల కోసం భూములు సేకరిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ, గత మూడేళ్లలో ఉన్న మార్కెట్ విలువను బేరీజు వేసి సగటు ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని భూములు ఇచ్చేందుకు ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని పేర్కొన్నారు. దీనిపై సర్పంచ్ మైలపల్లి శ్రీనుతోపాటు పలువురు రైతులు మాట్లాడుతూ అధికారులు గుర్తించిన ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న వారి పేర్లు తేడాగా ఉన్నాయని, సరిచేస్తే తప్ప భూములు సేకరించడానికి కుదరదన్నారు. 2013 భూసేకరణ చట్టంప్రకారం నష్టపరిహారం, ప్రత్యేక ప్యాకేజీ చెల్లించాలని కోరారు. రాజయ్యపేట, చందనాడ, అమలాపురం గ్రామాల్లో భూములు సేకరించిన సందర్భంలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. సేకరించిన భూముల్లో ఏ కంపెనీలు ఏర్పాటు చేస్తారు. నిర్వాసితులకు ఎటువంటి ఉపాధి కల్పిస్తారనే విషయాలు కూడా బహిరంగంగా సమావేశం ఏర్పాటు చేసి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మేరుగు నాగేశ్వరరావు, కొర్లయ్య, సీఐ కుమారస్వామి పలువురు రైతులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బవులువాడలో క్వారీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

తుమ్మపాల : క్వారీల లాభాల బాటకు నిరంతరం పనిచేస్తున్న కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సిన క్వారీల యాజమానులు వేతన ఒప్పందం పూర్తయి రెండేళ్లు అవుతున్నా కూలీరేట్లు పెంచకుండా మొండికేస్తున్నారని జిల్లా క్వారీ కార్మికుల సంఘం సభ్యుడు కోన మోహన్‌రావు అన్నారు. మండలంలో బవులువాడ గ్రామంలోని 'శ్రామిక భవన్' లో క్వారీ కార్మికుల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ క్వారీ కార్మికులకు 11వ వేతన ఒప్పంద అమలు చేయాలని, అనేకమార్లు ధర్నాలు, నిరసనలు చేసి ఆర్డీవో, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలకు, కేంద్ర, రాష్ట్ర లేబర్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయినా యజమానుల నుంచి నేటికీ స్పందన లేదన్నారు. ప్రస్తుతం కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం, రీజనల్ లేబర్ కమిషనర్ (విశాఖపట్నం) వారు మార్చి 5న ఇరు వర్గాలు చర్చలకు రావాలని, 38 మంది క్వారీ, క్రషర్స్ యజమానులకు నోటీసులు జారీ చేసిందన్నారు. ఇప్పటికైనా యజమానులు స్పందించి కార్మిక సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్‌కు హాజరై కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సిహెచ్.రమేష్, ఎస్.అప్పలనాయుడు, ఎ.అప్పలనాయుడు, జి.చిన్నా, విష్ణు, డి.జగ్గారావు, సిహెచ్.చిన్నారావు, కె.నాయుడు, జి.శ్రీను, జి.దుర్గ అప్పారావు, లింగ, జి.రమణ, మామిడిపాలెం, మాకవరం, బవులవాడ, మార్టూరు గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

28న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై చలో ఢిల్లీ



భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న కోన లక్ష్మణ

అనకాపల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ అన్నారు. మండలంలో మూలపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాల వ్యతిరేక పాలనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో గ్రామీణ వ్యవసాయం దెబ్బతిని రైతులు నగరాలలో భవన నిర్మాణ కార్మికులుగా మారారని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు దేశవ్యాప్తంగా వైద్యం, పింఛన్ వంటి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు చీర అప్పలరాజు, మారేడిపూడి సత్యనారాయణ, చిన్ని గణేష్, గుమ్మాల నాగేశ్వరరావు, ఉప్పిలి ఆదినారాయణ, తోట సత్తిబాబు, పల్ల నర్సింగరావు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్ద వ్యక్తిపై దాడి



గాయపడిన సూర్యనారాయణను అంబులెన్సులో ఎన్‌టీఆర్ ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

చీడికాడ : బైలపూడికి చెందిన గోకవాడ సూర్యనారాయణ అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు చోడవరం సీహెచ్‌సీ ఎదుట భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సూర్యనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే బైలపూడికి చెందిన గోకివాడ సూర్యనారాయణకు గ్రామంలో కొంత మందితో భూ వివాదం ఉందని తెలిసింది. అయితే శనివారం గ్రామంలో గొడవ జరగడంతో గాయపడిన ఆయన చోడవరం సీహెచ్‌సీలో చికిత్స పొంది బయటకు వస్తుండగా ప్రత్యర్థులు భౌతిక దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సూర్యనారాయణను మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి తరలించినట్టు తెలిసింది. సూర్యనారాయణపై దాడి చేస్తున్న దృశ్యాలు ఆస్పత్రి సీసీ టీవీలో నమోదు కావడంతో ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు చోడవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

సాల్వియాస్ ఫార్మా కార్మికుల ఆందోళన



సాల్వియాస్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపడుతున్న కార్మికులు

అచ్యుతాపురం రూరల్ : తమకు మూడు నెలల బకాయి జీతాలు ఇవ్వకుండా పరిశ్రమ బంద్ చేసిందంటూ సాల్వియాస్ ఫార్మా కంపెనీ కార్మికులు శనివారం పరిశ్రమ గేటు ఎదుట ఆందోళన చేశారు. కార్మికులకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము మద్దతు తెలిపారు. పరిశ్రమ అర్ధంతరంగా మూసివేయడంతో 60 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన జీతం, చట్ట ప్రకారం ఇవ్వాల్సిన అన్ని బకాయిలు వెంటనే ఇచ్చి పరిశ్రమ తెరిపించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

మేడపై నుంచి పడి వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ తారకేశ్వర్రావు

గొలుగొండ : మండలంలో నాగాపురం గ్రామానికి చెందిన మరిసా కృష్ణ ప్రమాదవశాత్తూ మేడపై నుంచి కింద పడి మృతి చెందిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వర్రావు తెలిపారు. శనివారం మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. కృష్ణ శుక్రవారం రాత్రి భోజనం చేసి మేడపై పడుకోవడానికి వెళ్లగా శనివారం తెల్లవారు మేడపై నుండి కింద పడి మృతి చెందినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

చింతచెట్టుపై నుండి జారి పడి వ్యక్తి మృతి

కె.కోటపాడు : రొంగలినాయుడుపాలెం గ్రామానికి చెందిన పల్లా రాము(58) చింతచెట్టుపై నుంచి జారి పడి శనివారం మృతి చెందాడు. మృతుని భార్య అప్పలనర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని తన కల్లం వద్ద గల చింతచెట్టు బొట్టలను దులిపేందుకు పల్లా రాము చెట్టు ఎక్కాడు. దులుపుతున్న చింతబొట్టలను భార్య అప్పలనర్సమ్మ చెట్టు కింద ఏరుతుంది. ఇంతలో చెట్టుపై నుంచి రాము ప్రమాదవశాత్తూ జారి కింద పడ్డాడు. దీంతో భార్య అప్పలనర్సమ్మ స్థానికుల సహాయంతో అతనిని కె.కోటపాడు సీహెచ్‌సీకి తీసుకెళ్లింది. అక్కడ ప్రథమ చికిత్స అందించి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అప్పటికే రాము మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కె.కోటపాడు ఎస్ఐ ఆర్.ధనుంజయ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

క్లుప్తంగా

ధ్యాన వేంకటేశ్వరస్వామికి అలంకరణ



కశింకోట: స్థానిక ధ్యాన వేంకటేశ్వరస్వామివారిని పాల్గుణ మాసం తొలి శని వారం పురస్కరించుకుని వజ్ర కవచాలంకృతులతో పాటు వివిధ రకాల పూల మాలలు, తులసీ మాలలతో అందంగా అలం కరించారు. విష్ణు సహస్ర నామార్చన చేశారు. 108 దీపాల నక్షత్ర హారతితో అర్చించారు. భక్తులు ఎక్కువగా దర్శించుకుని పూజలు చేశా రు. ఆలయ అర్చకుడు రేజేటి రామచరణాచా ర్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఆలయ వార్షికోత్సవానికి సర్వం సిద్ధం



ముస్తాబు చేసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం

కశింకోట: మండలంలోని నరసింగబిల్లి గ్రామం వద్ద వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు గచేశారు. ఈ సందర్భంగా దాతల విరాళాలతో ఆలయానికి అందంగా రంగులు వేయించారు. ఆలయ ప్రాం గణాన్ని చదును చేయించి తీర్చిదిద్దారు. ఉత్సవం సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో పూజలు, 9 గంటలకు స్వామివారి కల్యాణోత్సవా న్ని వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నలుగురు దంపతులతో జరిపించడానికి ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హైవేపై వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

కశింకోట: స్థానిక జాతీయ రహదారిపై శని వారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదే శాల మేరకు రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల జరిమానా విధించినా చెల్లించకుండా తప్పించుకొని తిరు గుతున్న వాహన చోదకుల విషయమై ఆరా తీశారు. వీరిలో జరి మానా చెల్లించని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. వారితో జరిమానా చెల్లిం చేలా చర్యలు తీసుకున్నా రు. మరికొందరికి త్వరగా జరిమానా చెల్లించాల ని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్ఐలు కె. లక్ష్మణరావు, పి.మనోజ్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

అచ్యుతాపురం: మండలంలోని మార్టూరులో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ప్రారం భమయ్యాయి. ఈ నెల 13న నిర్వహించనున్న నూకాంబిక అమ్మవారి పండగను పురస్కరిం చుకుని నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో 55 జట్లు పాల్గొంటున్నాయి.

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు శనివారం 6,733 దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,610	4,500
మొదటి రకం	3,500	4,200
రెండో రకం	3,080	3,690
మూడోరకం	2,860	3,060

అనకాపల్లి సినిమాలు

రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ : రాజా
జాబిలమ్మ నీకు అంత కోపమా : సత్యనారాయణస్క్రీన్-1(ఉదయం, మ్యాట్నీ)
పుష్ప-2 : సత్యనారాయణస్క్రీన్-1(1,2 షోలు)
అగాథియా : సత్యనారాయణ స్క్రీన్-2
మజాకా : పర్తిసాయి
సంక్రాంతికి వస్తున్నాం : షిర్డీసాయి
గార్డ్ : వెంకటేశ్వర
తండేల్ : శ్రీసత్య
శుభం : రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 47 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-8 యూనిట్లు , బీ పాజిటివ్-10 యూనిట్లు, ఓ పాజిటివ్-28 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసర మైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706) నంబరును సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శని వారం 347 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 326 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి 08924-223595 నంబ రును సంప్రదించవచ్చు.



మరమ్మతులకు నోచుకోని ఓపెన్ జిమ్...

క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్‌లో వాకింగ్ ట్రాక్ మూడు మాసాలుగా మరమ్మతులకు నోచుకోలేదు. క్రీడా మైదానానికి ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం వందలాది మంది ప్రజలు వస్తుంటారు. వ్యాయామ పరికరాలపై అధికా రులు పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది వ్యాయామం చేసుకునే వారు సొంత నగదు వెచ్చించి బాగు చేసుకుంటున్నారు. క్రీడా మైదానంలో వృద్ధులు, చిన్నారులు, క్రీడాకా రులు తాగేందుకు నీరు లేకుండా పోయింది.

ఓపెన్ జిమ్‌లు.. సౌకర్యాలు నిల్

- మరమ్మతులకు గురైన వ్యాయామ పరికరాలు
- తాగునీటితోపాటు ఇతర వసతులు లేక ఇబ్బందులు
- పట్టణంలో అధ్వానంగా జిమ్‌లు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



ఎన్టీఆర్ క్రీడా మైదానంలో మరమ్మతులకు గురైన జిమ్ పరికరాలు



అనకాపల్లి: ప్రస్తుత ఆహార అలవాట్లు లేదా పని ఒత్తిడి కారణంగా ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లక్షలు వెచ్చించి పలు చోట్ల ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసింది. వ్యాయా మంపై అవగాహన ఉన్న కొందరు వాటిని సరైన రీతిలో వినియోగిస్తుండగా, మరికొందరు ఇష్టాను సారంగా వాడటంతో పరికరాలు విరిగి పోయాయి. కూటమి పాలనలో వీటిపై పర్యవేక్షణ లేకపోవడం తో ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు వాటిని బాగు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో వ్యాయామదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పలు చోట్ల పాడైన పరికరాలు

వైఎస్సార్‌సీపీ పాలనలో పట్టణంలోని శారదానది ఒడ్డున శాంతిపార్కు, విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి, గాంధీనగరం లైన్ క్లబ్ వద్ద జిమ్, గుండా జంక్షన్ ఆర్ఏఆర్ఎస్ కార్యాలయం సమీ పంలో జిమ్, కోట్నివీధిలో జిమ్, ఎన్టీఆర్ క్రీడా మైదానంలో జిమ్‌లను లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారు. కూటమి అధికారంలోకి రాగానే వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో పరిక రాలు పాడై చిన్నారులు, వృద్ధులు, ఇతర వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారు.

శారదానది ఒడ్డున శాంతిపార్కు, జిమ్‌లో..

వేసవిలో శారదానది ఒడ్డున శాంతిపార్కులో జిమ్‌కు పట్టణవాసులు కుటుంబ సమేతంగా వస్తుం టారు. వేసవి సెలవుల్లో నది ఒడ్డున చల్లగా ఉండ డంతో విద్యార్థులు సైతం సందడి చేస్తారు. వృ ద్ధులు కూడా ఇక్కడ సేద తీరుతుంటారు. అయితే ఇక్కడ కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడం లో అధికారులు విఫలమయ్యారు. వృద్ధులు నడిచి వెళ్లేందుకు పార్కులో ట్రాక్ బాగున్నప్పటికీ శుభ్రం చేయడంలో పట్టించుకులేదు. వ్యాయామం చేసు కునే పరికరాలు చిన్నపాటి రిపేర్లు ఉన్నప్పటికీ వాటి పర్యవేక్షణ లేకుండా పోయింది. దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

పార్కులు, జిమ్‌లు అభివృద్ధి చేయాలి



జీవీఎంసీ పరిధిలో పార్కులు, ప్రభుత్వ ఓపెన్ జిమ్‌లు అభివృద్ధి చేయాలి. గత వైఎస్సార్‌సీపీ పాలనలో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు నిత్యం వ్యాయామం చేయడం వల్ల చిన్న పాటి మరమ్మతులకు గురయ్యాయి. జీవీఎంసీ అధి కారులు పర్యవేక్షణ లేకుండా పోయింది. విద్యార్థులు పరీక్షలు పూర్తయిన వెంటనే క్రీడా మైదానాలు, జిమ్ లపై ఎక్కువగా శ్రద్ధ చూపుతారు.

– సూరిశెట్టి సత్తిబాబు, అనకాపల్లి

వసతులు కల్పించాలి



పట్టణంలో శారదానది ఒడ్డున శాంతిపార్కు జిమ్‌కు, ఎన్టీఆర్ క్రీడా మైదానం జిమ్‌కు ఎక్కు వగా వ్యాయామం చేయడానికి వెళ్తుంటాం . ఆయా చోట్ల కనీసం తాగునీరు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వేసవి సెలవులలో విద్యార్థులకు పార్కులు, జిమ్‌లలో ఎక్కువ సమయం గడుపుతారు. వీరికి సౌకర్యాలు కల్పించాలి.

– వాసుపల్లి తాతయ్యలు, అనకాపల్లి

ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని వినతి



జెడ్సీ రమణకు వినతిపత్రం అందజేస్తున్న బల్లా నాగభూషణం

అనకాపల్లి: పట్టణంలో ఫుట్‌పాత్‌లు, రహదారులు ఆక్రమించి వ్యాపారాలు సాగించడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనులపై వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బల్లా నాగభూషణం వాపోయారు. స్థానిక జోనల్ కార్యాలయంలో జెడ్సీ బి.వి.రమణకు శనివారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో శారదానది బ్రిడ్జి నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకూ, పూడిమ డక జాతీయ రహదారి నుంచి గుండాల జంక్షన్ వరకూ నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. నెహ్రూ చౌక్ వద్ద ఉదయం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంద ని, దీనిపై పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వినకోట నీలేష్‌గుప్తా, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, ఉడా నాగే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు..



పాడేరు వనవాసి కల్యాణ ఆశ్రమం అనాథకు రూ.50 వేల చెక్కు అందజేస్తున్న జనార్దన్

అనకాపల్లి: విద్యార్థి కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదువుకోవడం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని డాక్టర్ హిమశేఖర్ కళాశాలల కర స్పాండెంట్ కొణతాల జనార్దన్ తెలిపారు. స్థానిక గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం ఏసీ ఫంక్షన్ హాల్లో కళాశాల డిగ్రీ విద్యార్థుల యూత్ ఫెస్టివల్ ఫంక్షన్ శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విద్యనందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు జానపద నృత్యాలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. డిగ్రీ తృతీయ సంవత్సరం కెమిస్ట్రీ విద్యార్థులు ప్రద ర్శించిన లవ్ మ్యారేజీ నాటికకు రూ.15 వేలు, డిగ్రీ తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు నటించిన మరదలు పిల్ల నాటికకు రూ.10 వేలు, డిగ్రీ ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యా ర్థులు నటించిన అలిబిల్లి సోకిలాడి చిట్టెమ్మి నృత్య ప్రదర్శనకు రూ.8 వేలు అందజేశారు. పాడేరు వన వాసి కల్యాణ ఆశ్రమం అనాథకు కళాశాలల తరు పున రూ.50 వేలు చెక్కు అందజేశారు. కార్యక్రమం లో కళాశాలల డైరెక్టర్స్ సౌరభ్, సౌజన్య, ఉషానం దిని, ప్రిన్సిపాల్ శ్రీధర్, వనవాసి ఆశ్రమం ప్రతి నిధులు ఈశ్వర్, స్వరూపరాణి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం



నర్సింగరావుపేట నారాయణ కళాశాల వద్ద బోర్డులో నంబర్ చూసుకుంటున్న విద్యార్థిని



సమయం కావడంతో పరీక్ష రాసేందుకు పరుగు తీస్తున్న విద్యార్థిని

అనకాపల్లి: పట్టణంలో ప్రశాంతమైన వాతావరణం లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. పట్టణంలో హిమశేఖర్, నారాయణ, చైతన్య, సంయుక్త, ప్రశాం తి నికేతన్ తదితర కళాశాలల్లో విద్యార్థులను పరీక్ష సమయానికి ముందుగానే వారి తల్లిదండ్రులు తీసుకుని వచ్చారు. పరీక్షలు రాసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా పట్టణ సీఐ టి.వి.విజయ్‌కుమార్ పోలీస్ బం దోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలు వద్ద జిరాక్స్ సెంటర్లను మూసి వేశారు. 144 సెక్షన్ అమలు చేశారు.

బీమారంగంలో ఉపాధి

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు యూని వర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్, ఇన్సూ రెన్స్ రంగంలో ఉద్యోగ అవకాశాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా మేనేజర్ బి.వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ గురించి ఎన్ఎస్ఈ ట్రైనర్ ఎం.శ్రీను విద్యార్థు లకు అవగాహన కల్పించారు.

విద్యతో పేదరికం దూరం



మాట్లాడుతున్న కర్నల్ గారియన్

అనకాపల్లి టౌన్: విద్య వల్ల పేదరికం తొలగిపోతుం దని వ్యక్తిత్వ వికాస నిపుణులు, మాజీ సివిల్ సర్వీస్ అధికారి కర్నల్ గారియన్ తెలిపారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శని వారం ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్య నభ్యసించడం ద్వారా విద్యార్థుల జీవితాలు ప్రగతి వైపు నడుస్తాయన్నారు. ఆధునిక భారతదేశ నిర్మా ణంలో ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు వైద్యునిగా, ఇంజనీరుగా, సివిల్ సర్వీస్ అధికారిగా, రాజకీయవేత్తగా, వ్యాపా రవేత్తగా, క్రీడాకారునిగా ఒక లక్ష్యం నిర్దేశించుకొని నిరంతరం కృషి చేయాలని సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, బీఆర్ అంబే డ్కర్ వంటి మహనీయుల వ్యక్తిత్వం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, డిప్యూటి వార్డెన్ రామరాజు, అధ్యాపకులు మహేం ద్రనాథ్, పట్నాయక్, ఘాటిరత్నం, మోతిబాయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపడినంత భోజనం



భోజన శాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సుభాషిణి

కశింకోట: విద్యార్థులకు భోజనాన్ని రుచికరంగా సరిపడినంత మేరకు అందించాలని మండల ప్రత్యేక అధికారి వి.ఎల్. సుభాషిణి సూచించారు. స్థానిక సమగ్ర బాలికల వసతి గృహాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ భో జన శాలను పరిశీలించారు. వసతి గృహం ప్రాంగ ణాన్ని, అక్కడ సౌకర్యాలను పరిశీలించి సూచనలి చ్చారు. మండల స్థాయి అధికారుల కమిటీ సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ పాలెం గ్రామం నుంచి సివిల్ తగాదాపై ఫిర్యాదులు రావడంతో వాటిని ఈ నెల 7వ తేదీకి వాయిదా వేశారు. ఎంపీడీవో వి.వి. రవికుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-16 బాధితులకు నష్టపరిహారం చెల్లించాం



భూ రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామారావు

అనకాపల్లి టౌన్: స్థానిక సుంకరమెట్ట జంక్షన్ నుం చి సబ్బవరం మండలం అమృతపురం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా భూములు కోల్పో యిన రైతులకు నష్టపరిహారం చెల్లించామని ఎన్‌హె చ్-16 జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామా రావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాయంలో శనివారం ఆయన రైతుల భూములకు సంబంధిం చి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన 80 శాతం రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింద న్నారు. మిగిలిన రైతులకు కోర్టు కేసులు పెండిం గ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కండక్టర్‌ను విధుల్లోకి తీసుకోవాలని రిలే దీక్షలు



డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

అనకాపల్లి టౌన్: కండక్టర్ ఎస్ఎస్ నారాయ ణను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాం డ్ చేస్తూ స్థానిక డిపో ఎదుట రిలే నిరాహార దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సం దర్భంగా ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి పి.వి.వి. మోహన్ మాట్లాడుతూ డిపో మేనేజర్ 1/2019 సర్క్యులర్‌ని అమలు చేయకుండా ఏకపక్ష నిర్ణ యాలు తీసుకుంటుంన్నారని ఆరోపించారు. సంబంధం లేని కేసులో నారాయణను సస్పెన్షన్ చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన



పట్టణ పోలీస్ స్టేషన్‌ల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రావణి, సీఐ విజయ్‌కుమార్



మహిళా పోలీసులను పరీక్షిస్తున్న ఎన్టీఆర్ ఆస్పత్రి వైద్యురాలు



పోలీస్ వ్యవస్థ పని తీరు గురించి వివరిస్తున్న సీఐ అల్లు స్వామినాయుడు



పోలీసు స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

అనకాపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుర స్కరించుకుని పట్టణ, దిశ పోలీస్ స్టేషన్‌ల్లో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎం.శ్రావణి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్ వంటి అంశా లపై విద్యార్థినులకు వివరించారు. మహిళల రద్దీ ప్రాంతాల్లో అదనపు భద్రతా ఏర్పాటు, సైబర్ అవగా హన కార్యక్రమాలు, ఆన్‌లైన్ మోసాల వంటి వాటిపై వివరించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ టి.వి. విజయ్‌కమార్, ఎస్ఐలు అల్లు వెం కటేశ్వరరావు, సత్యనారాయణ, రాములమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

కశింకోట: స్థానిక పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన మహిళా సాధి కారత వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వ హించారు. పోలీసు వ్యవస్థ గురించి, చట్టాలు, మహి ళలు, బాలికలకు రక్షణ కల్పించే చట్టాలు, హెల్ప్‌లైన్ల నెంబర్లు (100, 112, 181,1098) గురించి సీఐ అల్లు స్వామినాయుడు విద్యార్థినులకు అవగాహన కలిగిం చారు. మహిళా పోలీస్ సిబ్బందికి వైద్య శిబిరాన్ని నిర్వహించి క్యాన్సర్, గైనకాలజిస్టు విభాగాల్లోని నిపు ణులతో వైద్య సేవలందించారు. ఇటువంటి కార్య క్రమాల ద్వారా పోలీసుల విధులు, మహిళా భద్రత, చట్టాలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగా హన పెంచడమే లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ముందు కూడా ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఎస్ఐలు కె. లక్ష్మణరావు, పి. మనోజ్‌కుమార్, సిబ్బంది, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



దేవస్థానంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

తుమ్మపాల: దేవదాయ శాఖ ఆదేశాలతో సుంకర మెట్టు సత్యనారాయణ, సూర్యనారాయణ స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కిం చారు. చైర్మన్ బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో చేపట్టిన లెక్కింపులో రూ.2,35,663 ఆదాయం వచ్చిందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళి తెలిపారు. గతేడాది కంటే రూ.85,461 అదనంగా ఆదాయం వచ్చింద న్నారు. గతేడాది కార్తీకమాసంలో రూ.1,50,202 హుండీ ఆదాయం వచ్చిందన్నారు. స్వామివారి దర్శనం టికెట్ల ద్వారా రూ.1,30,970, స్వామివారి ప్రసాదం ద్వారా రూ.43,785, స్వామివారి వ్రతాల ద్వారా రూ.54,800 మొత్తం రూ.4,65,218 ఆదా యం వచ్చిందన్నారు. దేవాలయంలో ఉన్న సమ స్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలి పారు. ధర్మకర్తలు పెంటకోట చందరరావు, సూరి శెట్టి బల్లమ్మ, శ్రీకాకుళం గణపతి, మారిశెట్టి భాస్క రరావు, తురకలపూడి హేమఈశ్వర్, దొడ్డి భరత్, ప్రధాన అర్చకులు విద్యాసాగర్ పాల్గొన్నారు.

సిరులతల్లికి తులసీదళార్చన

దాబాగార్డెన్స్: బురుజుపేటలో కనకమహాలక్ష్మి దేవ స్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వ హించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో త్రికాల పంచామృతా భిషేక సేవలో ఉభయదాతలు పాల్గొన్నారు.

సకాలంలో పింఛన్ల పంపిణీ



పింఛన్ల పంపిణీ విధానాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సత్యనారాయణ



కశింకోటలో ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎంపీడీవో రవికుమార్

కశింకోట: సకాలంలో సామాజిక పింఛన్లను అంద జేయడం అభినందనీయమని ఆర్డీవో సత్యనారా యణ తెలిపారు. కశింకోటలో పింఛన్ల పంపిణీ విధానాన్ని శనివారం ఆయన ఇంటింటికి వెళ్లి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అందుబాటులో లేని పింఛన్‌దారులకు ఆది, సోమవారాల్లో పింఛన్ సొమ్ము అందజే యాలని సూచించారు. మండలంలో వితంతు, దివ్యాంగ, వృద్ధాప్య, ఇతర పింఛన్లు కలిపి 10,221 ఉండగా, వాటిలో 9,872 పింఛ న్లను పంపిణీ చేసినట్లు అధికారులు ఆయనకు వివరించారు. కార్యక్ర మంలో ఈవోపీఆర్డీ వెం కటలక్ష్మి, సచివాలయ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.